జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

గురువారం | 13 | ఫిబ్రవరి | 2025 ◆ పేజీలు : 4

## ఎన్నికల విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలి

ఎన్నికల సంఘం సూచనల మార్గదర్శకాలను పాటిస్తూ విజయవంతంగా నిర్వహించాలి.

జడ్పీ ఉపకార్య నిర్వహణ అధికారి కే. చంద్రశేఖర్




2 లో...

# పల్లె "పోరు" కు...
# సర్వం సిద్ధం

2 లో..




- ఎన్నికల తుది జాబిత విడుదల
- జిల్లాలో 22 జెడ్పిటీసిలు, 236 ఎంపిటీసిలు
- 1256 పోలింగ్ స్టేషన్స్
- భద్రాద్రి జిల్లాలో 319626 పురుషుల ఓట్లు
- 337818 మహిళల ఓట్లు.. ఇతరులు 22 మంది

స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల సంఘం కసరత్తు ముమ్మరంగా చేపట్టింది. అందుకు అనుగుణంగానే రాష్ట్రంలో జిల్లాల వారీగా స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అన్ని కోణాలలో సర్వం సిద్ధం చేసింది.

◆ కొత్తగూడెం, ప్రజాజ్యోతి



## గిరిజన మ్యూజియం పర్యాటకులను ఆకర్షించాలి

ఐటిడిఏ పి ఓ బి. రాహుల్



*భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):*
ఐటీడీఏ ప్రాంగణంలో పర్యాటకుల కోసం ముస్తాబు చేస్తున్న గిరిజన మ్యూజియం గిరిజన సాంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలతో పాటు పూర్తిస్థాయిలో హరిత వనంగా సోబిల్లెల చూపరులకు ఆకట్టుకునే..

మిగతా 2 లో...



## పొలాల్లో ఉన్న...
# ట్రాన్స్‌ఫార్మర్లే టార్గెట్

- కాపర్ వైర్లు దొంగలిస్తున్న దొంగలు
- మండల వ్యాప్తంగా రైతు పొలాల్లో ట్రాన్స్ఫార్మర్ల లో కాపర్ మాయం
- పొలాల్లో ఉండటంవల్ల సులభంగా కాపర్ చోరీ
- ప్రభుత్వానికి, రైతులకు నష్టం కలిగిస్తున్న కేటుగాళ్లు

*జూలూరుపాడు, ఫిబ్రవరి 12, ప్రజాజ్యోతి :*
మండల వ్యాప్తంగా రైతుల పొలాల్లో ఉన్న ట్రాన్స్ఫార్మర్లను టార్గెట్ చేస్తూ కాపర్ వైర్ దొంగిలిస్తూ అటు ప్రభుత్వానికి ఇటు రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్నారు కేటుగాళ్లు. డబ్బు సంపాదనకు అలవాటు పడిపొలాల్లో ఉన్న ట్రాన్స్ఫర్మర్లను టార్గెట్ చేస్తూ వాటిల్లో ఉండే విలువైన కాపర్ వైర్ ను దొంగలిస్తున్నారు. ఇప్పటికే మండల వ్యాప్తంగా సుమారు రెండు అంకెల స్థాయిలో ట్రాన్స్ఫర్మర్లలో కాపర్ వైర్ చోరీకి గురైంది. ట్రాన్స్ఫర్మర్లలో కాపర్ వైర్ వరుసగా దొంగతనాలకు గురి

మిగతా 2 లో...

## ఎన్నికల విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలి

### ఎన్నికల సంఘం సూచనల మార్గదర్శకాలను పాటిస్తూ విజయవంతంగా నిర్వహించాలి

### జడ్పీ ఉపకార్య నిర్వహణ అధికారి కే. చంద్రశేఖర్



*కొత్తగూడెం కలెక్టరేట్, ఫిబ్రవరి 12 ప్రజాజ్యోతి :*

ఎన్నికల విధులను ప్రతి ఒక ఉద్యోగి బాధ్యతాయుతంగా నిర్వహించాలని, ఎన్నికల సంఘం సూచనల మార్గదర్శకాలను పాటిస్తూ విజయవంతంగా నిర్వహించాలని జిల్లా పరిషత్ ఉప కార్యనిర్వహణాధికారి కే . చంద్రశేఖర్ వివిధ శాఖల అధికారులను కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని జిల్లా పరిషత్, మండల పరిషత్ ప్రాదేశిక సభ్యుల రెండవ సాధారణ ఎన్నికల సందర్భంగా బుధవారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలోని ఐ డి ఓ సి కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులకు నిర్వహించిన శిక్షణ తరగతులను జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ పాల్గొని ప్రారంభించారు. ఎన్నికల శిక్షణ తరగతుల నోడల్ అధికారి బి. శ్రీరామ్ పర్యవేక్షణ నిర్వహించిన ఈ కార్యక్రమంలో కె. చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎన్నికల విధులను ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించి రాష్ట్ర ఎన్నికల సంఘం సూచించిన ఎన్నికల నిర్వహణ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి వర్గ విభేదాలకు, పక్షపాతి ధోరణికి తావివ్వకుండా జడ్పీటిసి, ఎంపీటీసీ ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని ఆయన సూచించారు. శిక్షణ తరగతులలో పాల్గొన్న 208 మంది ఆర్వో, ఏ ఆర్ ఓ లకు హైదరాబాదులో శిక్షణ పొందిన 10 మంది మాస్టర్ ట్రైనిస్ అంశాలవారీగా ఎన్నికల విధి విధానాలను మార్గదర్శకాలను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు .

## గిరిజన మ్యూజియం పర్యాటకులను ఆకర్షించాలి

(మొదటి పేజీ తరువాయి...)

విధంగా డిజైన్ గా రూపుదిద్దుకునేలా ఏర్పాట్లు చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం నాడు మ్యూజియం కమిటీ సభ్యులతో కలిసి మ్యూజియమును సందర్శించి మ్యూజియం పరిసరాలలో ఏర్పాట్లు చేసే వివిధ రకాల పూల మరియు షోకేజ్ చెట్లు, పచ్చటి నారుతో డిజైన్ గా వివిధ భంగిమలతో తయారుచేసిన కళాకృతులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాంటేషన్ ఏర్పాటు కొరకు తీసుకువచ్చిన పూల చెట్లను సెల్ఫీ పాయింటు మరియు మంచె, నిర్మాణం చేపట్టిన గుడిసెల ముందు అందంగా అమర్చాలని అలాగే బోటింగ్ చేసే ప్రదేశంలో సేఫ్టీగా కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టి పూర్తిగా చదును చేయాలని, సందర్శకులు కూర్చొని బోటింగ్ తిలకించడానికి డైనింగ్ టేబుల్స్ మరియు కుర్చీలు వెదురుతో తయారు చేసినవి ఏర్పాటు చేయాలని, మంచెపై కూడా వెదురుతో తయారుచేసిన డైనింగ్ సెట్ కుర్చీలు అందంగా అమర్చాలని, గిరిజన మహిళలు, గిరిజన రైతులు వ్యవసాయ పద్ధతులు, వారి జీవన విధానాలు, సంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన పెయింటింగ్స్ 15 రోజులలో పూర్తయ్యే విధంగా చూడాలని, బాక్స్ క్రికెట్ కోసం ఏర్పాటు చేస్తున్న గ్రౌండ్ నిర్మాణం పనులు ప్రారంభించాలని అన్నారు. ప్లాంటేషన్ ఏర్పాటు కొరకు తీసుకువచ్చిన పూల చెట్లను వివిధ భంగిమలతో తయారుచేసిన కళాఖండాలను పర్యాటకులు చూసి సెల్ఫీ ఫోటోలు దిగే విధంగా అమర్చాలని ఉద్యానవనాధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, డి ఈ హరీష్, టి ఏ శ్రీనివాస్, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి, క్రాఫ్ట్ టీచర్లు సరస్వతి, సునంద తదితరులు పాల్గొన్నారు.

# పల్లె "పోరు" కు సర్వం సిద్ధం

*కొత్తగూడెం, ఫిబ్రవరి 12 ప్రజాజ్యోతి :*

ఇందుకనుగుణంగానే ముందస్తుగా ఎన్నికల సంఘం ఆయా జిల్లాలో బ్యాలెట్ బాక్సుల స్వీకరణ, పోలింగ్ బూత్ ల గుర్తింపు, ఎన్నికల నిర్వహణ కోసం సిబ్బంది నియామకం తదితర వాటిని త్వరితగతిన చేపడుతుంది. ఇప్పటికే వార్డుల వారీగా పోలీస్ స్టేషన్లు సిబ్బంది వివరాల సేకరణ, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల నియామకం చేపట్టి పోలింగ్ అధికారి, సహాయ పోలింగ్ అధికారి శిక్షణ పూర్తి చేసుకున్నారు. అయితే మూడు విడతల్లో జరిగే ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం పక్క రాష్ట్రాల నుంచి బ్యాలెట్ బాక్సులను తెప్పించి సిద్ధం చేశారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధం లేకుండా ఎంపిటీసీ ఎన్నికలు రెండు విడతల్లో , జెడ్పిటీసి ఎన్నికలు ఒక విడత విడివిడిగా చేపట్టే అవకాశం ఉంది. పంచాయతీ ఎన్నికల్లో నామినేషన్ల ఉప సంహరణ, గుర్తుల కేటాయింపు ఒకే అధికారి పర్యవేక్షణలో నిర్వహణ జరుగుతుంది. ఇందుకు గాను 200 మందికి ఒక ప్రిసైడింగ్ అధికారి, ఇద్దరు పోలింగ్ సిబ్బంది, 600 దాటితే అదనంగా మరో పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయనున్నారు. అయితే రిజర్వేషన్లు పాత పద్ధతిలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరిగేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సమాయత్తం అవుతుంది. అదేవిధానంతో బిసిల రిజర్వేషన్ 6 క్యాటగిరిలలో ఆమోదించేందుకు యోచిస్తుంది. ఇందుకు గాను భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా 22 మండలాల్లో 22 జెడ్పిటీసి స్థానాలకు 236 ఎంపిటీసి స్థానాలకు నిర్వహించే ఎన్నికల కోసం 1256 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేసింది. జిల్లా వ్యాప్తంగా 319626 పురుషుల ఓట్లు, 337818 మహిళల ఓట్లు ,22 మంది ఇతరులుగా తుది జాబితాను జిల్లా వ్యాప్తంగా సిద్ధం చేసింది. ఆమోదం అభ్యంతరాల స్వీకరణ తర్వాత గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సంబంధిత అధికారులు సమావేశాన్ని ఏర్పాటుచేసి ఎన్నికలు సజావుగా జరిగేందుకు విధి విధానాలను రూపకల్పన చేసేందుకు సిద్ధమవుతున్నారు. అయితే ఎన్నికల నిర్వహణ అనేది జరగబోయే పదవత రగతి పరీక్షలు అడ్డంకి వస్తుందని అధికారులు సమాలోచన చేస్తున్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రీన్ సిగ్నల్ పూర్తి స్థాయిలో ఇచ్చిన తర్వాత జిల్లాలో ఆయా పంచాయతీల్లో సంబంధిత రాజకీయ పార్టీల్లో వారి వారి బల నిరూపణల కోసం వ్యూహాలోచనలో పడ్డారు. అయితే జిల్లాలో ఆయా సమస్యాత్మక ప్రాంతాలలో ఏర్పాటు చేసే పోలింగ్ స్టేషన్లకు ముందస్తుగానే కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ అధికారులతో రాష్ట్ర ఎన్నికల సంఘం తగు సూచనలు జారీ చేసింది. ఇప్పటికే జిల్లాలో ఉన్న ఎన్నికల సిబ్బందిని సిద్ధంగా ఉంచి ఏ క్షణానైనా ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటిస్తే ఆ ఎన్నికలను విజయవంతం చేసేందుకు సంబంధిత నియమించిన సిబ్బందికి పూర్తి స్థాయిలో శిక్షణను ఇచ్చి ఆయా ప్రాంతాలలో విధులు నిర్వహించేందుకు జిల్లా ఉన్నతాధికారులు కార్యాచరణ ప్రణాళికను రూపొందించే పనిలో ఉన్నారు.

# పొలాల్లో ఉన్న ట్రాన్స్ ఫార్మర్లే టార్గెట్

(మొదటి పేజీ తరువాయి...)

అవుతున్నప్పటికీ దొంగలను ఎలా గుర్తించాలి అనే విషయం రైతులు కానీ ఇటు పోలీసులు కానీ విద్యుత్ అధికారులు కానీ సవాల్ గా మారింది. ట్రాన్స్ఫార్మర్లలో ఉంటున్న కాపర్ వైర్లను దొంగిలించి అనుమానం రాకుండా ట్రాన్స్ఫార్మర్ల మూతలను యధావిధిగా అమర్చుతున్నారు. ఎత్తు తక్కువలో ఉన్న ట్రాన్స్ఫార్మర్లను జనావాసాలకు దూరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్లను కేటుగాళ్లు టార్గెట్ చేస్తున్నారు అందులో ట్రాన్స్ఫార్మర్లలో ఉన్న కాపర్ వైర్ ఖరీదైనది కావడంతో డబ్బు సంపాదనకు అలవాటు పడ్డారు. ఇప్పటివరకు రైతులు, విద్యుత్ అధికారులకు ఫిర్యాదులు ఇవ్వడం తప్ప చేసేదేమీ లేక ఇబ్బందులు పడుతున్నారు. ట్రాన్స్ఫార్మర్లను నమ్ముకొని రైతులు వ్యవసాయ పొలాల్లో పంటను సాగు చేసుకుంటారు. ఈ క్రమంలో సాగు చేసే సమయంలో ట్రాన్స్ఫార్మర్ లో ఒక్కసారిగా కాపర్ చోరీకి గురి కావడంతో ట్రాన్స్ఫార్మర్ల మరమ్మతులపై ఆందోళన కలుగుతోంది. మరో పక్క ప్రభుత్వానికి కూడా కేటుగాళ్లు నష్టం కలిగిస్తున్నారు. ఒక్కో ట్రాన్స్ఫార్మర్ తిరిగి అమర్చాలంటే వేలల్లో ఖర్చవుతుందని విద్యుత్ అధికారులు చెబుతున్నారు. అయితే ఇటీవల వరుస దొంగతనాలకు పాల్పడిన కేటుగాళ్లు గత కొన్ని నెలల క్రితం పోలీసులకు చిక్కారు అయితే జూలూరుపాడు లో జరిగిన ట్రాన్స్ఫార్మర్ల కాపర్ వై ర్ చోరీలోవారి హస్తం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు . జూలూరుపాడు కు చెందిన పోతురాజు జకరయ్య అనే రైతు పొలంలో ఉన్న 25 కెవి ట్రాన్స్ఫార్మర్ లో మంగళవారం రాత్రి కాపర్ వైర్ చోరీకి గురి అయినట్లు గుర్తించి విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేశాడు . ఆ ట్రాన్స్ఫార్మర్ నుండి మొత్తం నలుగురు రైతుల మోటార్లకు విద్యుత్ కనెక్షన్ ఉంది వారు పొలాల్లో మొక్కజొన్న లాంటి పంటలను వేశారు. ట్రాన్స్ఫార్మర్ లో వైరు చోరీకి గురి కావడంతో ఆ రైతులు ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తులు ఆలస్యమై పంటలు ఎండిపోతాయేమో అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్ఫార్మర్ల మరమ్మతులు త్వరగా చేయించి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.



## వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకొని జీవనోపాధి కల్పించుకోవాలి

### – ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

*భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 12(ప్రజాజ్యోతి ):*

నిరుద్యోగులైన గిరిజన యువతీ యువకులు పై స్థాయి వరకు చదువుకొని ఇంటిపట్టునే ఉండి ఖాళీగా ఉండకుండా అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకొని జీవనోపాధికి వెసులుబాటు కల్పించుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం నాడు ఐటిడిఏ ప్రాంగణంలోని వైటీసీలో నిరుద్యోగ గిరిజన యువతీ యువకులకు వివిధ స్వయం ఉపాధి పథకాలపై నిర్వహించిన కౌన్సిలింగ్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి యువతి, యువకులు చెడు భావాలను మనసులో నుండి తీసేసి మార్పు చెంది వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకోవాలని, వృత్తి నైపుణ్యాలు పెంపొం టదించుకొని ముందుకు పోతున్న దేశాలలో చైనా, జపాన్, దక్షిణ కొరియా ముందుకు పోతున్నాయని, ప్రపంచ దేశాలకు పోటీపడి మనం కూడా ముందుకు పోవాలని, పీజీ, బీటెక్, చేసిన యువతీ, యువకులు స్కిల్ డెవలప్మెంట్ పెంపొందించుకొని వివిధ ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో పనిచేస్తూ జీవనోపాధి కల్పించుకుంటున్నారని త్వరలో మన రాష్ట్రంలో ఉన్న యువతీ, యువకుల కొరకు స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగం అనేది ఈ పోటీ ప్రపంచంలో సాధించాలంటే ఎంతో శ్రమించాలని, అందుకు ప్రతి ఒక్కరు ఐటీడీఏ భవిత సెల్లు ద్వారా నిర్వహించే వివిధ రకాల వృత్తి శిక్షణలో తర్ఫీదు పొంది శిక్షణ తీసుకొని స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పొంది ఆర్థిక వెసులు బాటు కల్పించుకోవాలని ఆయన అన్నారు. వివిధ కోర్సులలో చేరడానికి కౌన్సిలింగ్ కి వచ్చిన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా అవకాశం కల్పిస్తామని దానిని సద్వినియోగం చేసుకొని జీవనోపాధి పొందాలని ఆయన అన్నారు. ఈ జాబ్ మేళాకు 80 మంది గిరిజన యువతీ యువకులు దరఖాస్తు చేసుకున్నారని వారిలో 39 మంది వారి విద్యార్హతను బట్టి ప్రైవేట్ కంపెనీలకు సెలెక్ట్ అయ్యారని, 13 మంది వివిధ రకాల శిక్షణలు బ్యూటీషియన్, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్, కంప్యూటర్ శిక్షణ కొరకు ఎంపికయ్యారని, అలాగే మెడిప్లస్ కంపెనీకి 14 మంది, నవత రోడ్డు ట్రాన్స్పోర్ట్ సంస్థకు 9 మంది, శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఆరుగురు, ఓపి సెక్యూరిటీ గార్డులకు పదిమందిని ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. వీరికి శిక్షణానంతరం ప్రైవేటు కంపెనీలలో నెలకు 12,000 నుండి 18 వేల రూపాయల వేతనం వచ్చేలా ప్రైవేటుగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని, మిగతా కోర్సులు స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి కల్పించుకోవడానికి వెసులుబాటు ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, జేడీఎం హరికృష్ణ, వివిధ కంపెనీలనుండి జగన్, ఉపేందర్, పీటర్, మణికాంత్, ఐటీసీ సంస్థ నుంచి అనూష, శ్రీనివాస్ అంజయ్య భవిత సెల్ సిబ్బంది మణి కుమారి, సమ్మయ్య, దినేష్ మరియు కౌన్సిలింగ్ కి వచ్చిన గిరిజన యువతీ యువకులు పాల్గొన్నారు.



# ఫ్లెక్సీ తొలగించారు

ప్రజాజ్యోతి కథనానికి స్పందన






**టేకులపల్లి ,ఫిబ్రవరి 12 ప్రజాజ్యోతి :**

తెలంగాణ రాష్టం లో ఎన్నికల కోడ్ ను లెక్క చేయకుండా స్థానిక మండల విద్యాశాఖాధికారి కార్యాలయ పరిసరాలలో ఓ ఉపాధ్యాయ సంఘం ఫ్లెక్స్ ఉండడంతో "ఈ సంఘానికి ఎన్నికల కోడ్ వర్తించదా" అనే కథనాన్ని ప్రజాజ్యోతి పత్రిక ప్రచురించింది . ఈ కథనానికి స్పందించిన అధికారులు హడావుడిగా ఫ్లెక్సీ ను తొలగించారు .

# జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళికి జన్మదిన శుభాకాంక్షలు



**పాల్వంచ, ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి ):**

జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి జన్మదినం సందర్భంగా రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావుజన్మదిన శుభాకాంక్షలు తెలిపారు,బుధవారం కొత్తగూడెం పట్టణంలోని మేదర బస్తిలో మురళి గృహంలో కొత్వాల తోపాటు పాల్వంచ కాంగ్రెస్ నాయకులు కలిసి, ఆయనను బొకే, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, భద్రాద్రి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, నాయకులు దారా చిరంజీవి, వాసుమల్ల సుందర్ రావు, సుందర్ లాల్, కోటి, పూర్ణ, సురేష్, పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

– పొదెం వీరయ్య



**భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 12 ప్రజాజ్యోతి :**

1021 కంటి ఆపరేషన్లు నిర్వహించిన స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం అని తెలంగాణ రాష్ట్ర అటవీశాఖ అభివృద్ధి చైర్మన్ పొదెం వీరయ్య అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్ భద్రాచలం వారి అధ్వర్యంలో ఎస్ఆర్ఎ, వాసవి అసోసియేషన్ యుఎస్ఎ. వారి సహకారంతో మారుతి నర్సింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరములో బుధవారం చివరి బ్యాచ్ లో 55 మంది ఎంపిక అయిన రోగులను సికింద్రాబాద్ లో ప్రఖ్యాతి చెందిన పుష్పగిరి కంటి ఆసుపత్రికి ఆపరేషన్లు నిర్వహించేందుకు తరలించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా పాల్గొన్న అయన మాట్లాడుతూ అంధత్వ నివారణ కొరకు కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థల సేవలను కొనియాడి, వారికి కావలసిన పూర్తి సహకారం అందజేస్తామని తెలిపినారు. అనంతరం డిస్ట్రిక్ కో–ఆర్డినేటర్, ప్రోగ్రాం చైర్మన్ డా.ఎస్.ఎల్. కాంతారావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ వారి అనుమతితో, ప్రాజెక్టు అధికారి ఐటిడిఎ భద్రాచలం బి. రాహుల్ సహకారంతో పుష్పగిరి కంటి ఆసుపత్రి సారథ్యంలో ఈ కార్యక్రమము నిర్వహించామని వారికి ధన్యవాదాలు తెలుపుతూ, ఇప్పటివరకు 1021 మందికి కంటి ఆపరేషన్లు పూర్తి చేశామని, 600 మందికి కంటి అద్దాలు ఉచితంగా అందజేశామని తెలిపినారు. ఈ కార్యక్రమానికి 168 మారుమూల గ్రామా ల నుండి పేద రోగులు హాజరై పరీక్షలు చేయించుకుని పూర్తి కంటి చూపును పొందారని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రొటేరియన్. జి. రాజారెడ్డి, లయన్ వై. సూ ర్యనారాయణ, చారుగుళ్ళ శ్రీనివాస్, డా.వై. భాను ప్రసాద్, డా. వి. కామేశ్వరరావు,దుమ్ముగూడెం కాంగ్రెస్ మండల నాయకులు వీరమాచినేని వినీల్, గొల్లపూడి వరుణ్, శశిధర్ రెడ్డి, మారుతి కళాళాశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పాత పాల్వంచ శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజల్లో రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ డీసీఎంస్ చైర్మన్ కొత్వాల

**పాల్వంచ, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి ):**

పాత పాల్వంచలోని శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయం ప్రధాన పూజారి కందాల సింహాద్రి ఆనందకుమారాచార్యులు ఆధ్వర్యంలో బుధవారం జరిగిన పూజల్లో రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, పూజలు చేశారు,ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కిలారి సుజాత, కూరపాటి రామశేషం రాజు, లోగాని రాంబాబు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

